గంగాధర: మధురానగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు


మహాత్మానగర్‌లో..

మానకొండూర్‌లో ..


శంకరపట్నంలో..

లగచర్ల రైతులను విడుదల చేయాలి

• జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల నిరసన • అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు

సైదాపూర్: ఘనపూర్‌లో..


హుజూరాబాద్‌లో..

చిగురుమామిడిలో ..

హుజూరాబాద్ టౌన్/ చొప్పదండి/ శంకరపట్నం/ సైదాపూర్/ చిగురుమామిడి/ గన్నేరువరం/ మానకొండూర్ రూరల్/ గంగాధర/ తిమ్మాపూర్ రూరల్/ మానకొండూర్ రూరల్, డిసెంబర్ 17: లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారిపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. లగచర్ల రైతులపై సర్కారు అవలంబిస్తున్న నిరంకుశ వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రం సమర్పించారు. అక్రమ కేసులను తొలగించి, రైతులను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజూరాబాద్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహంతో పాటు తహసీల్దార్ కనకయ్యకు వినతి పత్రం అందించి, నిరసన తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మండలాధ్యక్షుడు సంఘం ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, వీ కిషన్, గనిశెట్టి ఉమామహేశ్వర్, ప్రతాప కృష్ణ, నాయకులు కొండ్ర నరేశ్, ఇమ్రాన్, అక్కినపల్లి శిరీష, సమ్మయ్య, ధనవర్ధ రాజు, ఎర్ర రాజ్‌కుమార్, ములుగు శ్రీను, విడపు అనురాగ్, మోరె మధు తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టగా, మాజీ ఎంపీటీసీలు బద్దిపడిగ అనితారవీందర్‌రెడ్డి, తొంట ఓదెలు, నాయకులు బర్మావత్ శంకర్‌నాయక్, పైడిపల్లి రవీందర్, రవీందర్‌రెడ్డి, తోడేటి అశోక్, పోలుదాసరి ప్రవీణ్, పొడిశెట్టి కొమురయ్య, వెన్నమల్ల రమేశ్, శ్రీనివాస్, జయపాల్, సదానందం తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, బీఆర్ఎస్ నాయకులు మోత్కూరి సమ్మయ్య, గాండ్ల తిరుపతి, గుర్రం శ్రీకాంత్, పోచయ్య, గొడిశాల తిరుపతి, పార్థసారథి, గుర్రం శ్రీనివాస్, సత్యం, మొగిలి, కృష్ణ, చాంద్ పాషా తదితరులు ఉన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సాంబారి కొమురయ్య, ఆర్బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు పెనుకుల తిరుపతి, మండల నాయకులు ఎండీ సర్వర్ పాషా, పెసరి రాజేశం, ముక్కెర సదానందం, బుర్ర తిరుపతి, దుడ్డేల లక్ష్మీనారాయణ, కొమ్ము కొమురయ్య, అనుమాండ్ల సత్యనారాయణ, బరిగెల సదానందం, నాయకులు పాల్గొన్నారు. గన్నేరువరం మండల కేంద్రంలో ఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. నాయకులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు వడ్లూరి శంకర్, పాశం అశోక్‌రెడ్డి, ఏకానందం, వెంకట్ రెడ్డి, సంపత్, కృష్ణ, రాజేందర్ , బుచ్చిరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామాధ్యక్షుడు పిట్టల మధుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఆడెపు రమేశ్, గుర్రం కిరణ్ కుమార్, రాచకట్ల వెంకటస్వామి, గడ్డం సంపత్, నెల్లి మురళి, ఇస్కుల అంజయ్య, నెల్లి శంకర్, వెంకటస్వామి ఉన్నారు. చొప్పదండి పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, నాయకులు మాచర్ల వినయ్, నలుమాచు రామకృష్ణ, గున్ను శ్రీనివాస్‌రెడ్డి, బందారపు అజయ్‌కుమార్, సీపెల్లి గంగయ్య, దండె కృష్ణ, కొత్తూరి నరేశ్, బీసవేణి రాజశేఖర్, పెదెల్లి అనిల్, నరేశ్‌రావణ్, స్వామి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

లింక్ డాక్యుమెంట్ పోయినది

★కోమటిరెడ్డి@ వెనుగంటి శ్రీలత W/o. అనిల్‌కుమార్ వెనుగంటి 45 సం|| ధర్మారం మండలంలోని ధర్మారం గ్రామంలోని 6-7 ఇంటికి చెందిన గిఫ్టెడ్ డాక్యుమెంట్ నెంబర్|| 2783/2012 పాత ఇంటి నుండి కొత్త ఇంటికి సామాన్ షిఫ్ట్ చేయగా లింక్ డాక్యుమెంట్ పోయినది. కావున దొరికినవారు క్రింది అడ్రస్ నందు సంప్రదించగలరు: ఫ్లాట్‌నెం||1409, పుప్పాలగూడ, కాచగూడ మండలం, జిల్లా రంగారెడ్డి. లింగారెడ్డి-9100892805, తిరుపతి-8309660376 NTK-335040

CHANGE OF NAME

★Mule Muninder S/o. Narsaiah My Spouse Name Mule VijayaLaxmi (Old Name) H.No. 4-131/1, Satrajupally Vemulawada Mandal Rajanna Sircilla Dist. My Spouse Name was Changed to MULE LAXMINARASAMMA (New Name) NTK-337452

WANTED SALESMEN

★Shifa Herbal Oil's లో పని చేయుటకు 10th Pass అయి Telugu, Hindi, English, వచ్చిన వారు కావలెను. 10000+Bonus+,20L Insurance+ Company Vehicle. Sircilla.Cell: 8247082435 NTK-337453

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189


గన్నేరువరంలో..

చొప్పదండిలో ..

బాధిత కుటుంబానికి జీవీఆర్ పరామర్శ

మానకొండూర్ రూరల్, డిసెంబర్ 17: మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన తడకపల్లి నారాయణ కుమారుడు శ్రీకర్ సోమవారం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ పరామర్శించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వీరి వెంట పిట్టల మధు, కుల సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా సీఎం కప్ క్రీడా పోటీలు

కొత్తపల్లి, డిసెంబర్ 17: జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు రెండో రోజు ఉత్సాహంగా సాగాయి. ఖోఖో పోటీల్లో మానకొండూర్, కబడ్డీలో తిమ్మాపూర్, కరీంనగర్ అర్బన్, చిగురుమామిడి మండలాలకు చెందిన విద్యార్థులు విజేతలుగా నిలువగా, ఫుట్‌బాల్‌లో హుజూరాబాద్, కరీంనగర్, బాలుర హ్యాండ్‌బాల్ పోటీల్లో రామడుగు క్రీడాకారులు గెలుపొందినట్లు డీవైఎస్‌వో వీ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

ఏఎన్ఎంలకు శిక్షణ

విద్యానగర్, డిసెంబర్ 17: ప్రసూతి, నవజాత శిశు మరణాలను తగ్గించడానికి పాటించాల్సిన సమర్థవంతమైన పద్ధతులపై జిల్లాలోని మొదటి, రెండో ఏఎన్ఎంలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించారు. ఆర్మాన్ ఎంజీవో గ్రూప్, హైదరాబాద్ సౌజన్యంతో డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన వీటిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జవేరియా, రాజగోపాల్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

నగరంలోని బీఆర్ఆర్ కాలనీ, మోతాజీఖానా, కట్టరాంపూర్ అర్బన్ హెల్త్ సెంటర్లను డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీడీ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

గంగాధర, డిసెంబర్ 17: ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో జరిగింది. రైల్వే పోలీస్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గంగాధర మండల కేంద్రానికి చెందిన ఇప్పలపెల్లి మల్లేశం(53) ఊరూరా తిరుగుతూ బట్టల వ్యాపారం చేస్తుంటాడు. వ్యాపారంలో నష్టాలు రావడం, చేసిన అప్పులు ఎక్కువ కావడం, వాటిని తీర్చే దారి లేక బాధపడుతుండేవాడు. మంగళవారం ఉదయం గంగాధర రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై మల్లేశం శవమై కనిపించాడు. సమాచారం తెలుసుకున్న రామగుండం రైల్వే పోలీసులు ఘటనా స్థలం వద్దకు చేరుకుని పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కరీంనగర్ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రైల్వే పోలీస్ తిరుపతి తెలిపారు.

'కలెక్టర్ గారూ..! మా ఊరి రోడ్డును ఒకసారి చూడండి'

శంకరపట్నం, డిసెంబర్ 17: కేశవపట్నం గ్రామంలో రోడ్డు విస్తరణపై కలెక్టర్ దృష్టి సారించాలని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త చల్లా రాజ్‌కుమార్ కోరారు. మంగళవారం ఆయన కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం వెళ్లి వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కేశవపట్నం గ్రామంలో అనంతుల కొండలు ఇంటి నుంచి జడ్పీ ఉన్నత పాఠశాల వరకు ఇరుకైన రోడ్డుతో ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఇరుకైన రోడ్డును 33 ఫీట్లకు విస్తరించడంపై అధికారులు ఇటీవల నోటీసులు ఇచ్చి హడావిడి చేశారే తప్ప పురోగతి చర్యలు శూన్యమన్నారు. కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని రోడ్డు విస్తరణకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

కేజీబీవీ విద్యార్థినుల సృజన అద్భుతం: కలెక్టర్

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 17 : కేజీబీవీ విద్యార్థినుల సృజనాత్మకత అద్భుతమని, వారు తయారు చేసిన వస్తువులు ఆకట్టుకుంటున్నాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో శిక్షణ పొందిన కేజీబీవీ విద్యార్థినులు తయారు చేసిన వస్తువులతో క్రిస్మస్ కార్నివాల్ ఏర్పాటు చేయగా, మంగళవారం కార్నివాల్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తయారు చేసిన క్రిస్మస్ ట్రీ, డెకరేషన్ హౌస్, టిష్యూ పేపర్లు తదితర వస్తువులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులకు శిక్షణ ఇచ్చిన సిబ్బందిని అభినందించారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలకు సంబంధించిన వస్తువులు తయారు చేసి ప్రదర్శన ఏర్పాటు చేయాలని, జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ కృపారాణికి సూచించారు.

రిటైర్డ్ అధికారుల సేవలు ఆదర్శం

రాంనగర్, డిసెంబర్ 17: నూతనంగా పోలీస్ శాఖలో చేరిన అధికారులకు రిటైర్డ్ అధికారుల సేవలు ఆదర్శమని సీపీ అభిషేక్ మొహంతి అన్నారు. మంగళవారం విద్యానగర్‌లో ఓ ఫంక్షన్ హాల్‌లో రిటైర్డ్ పోలీస్ అధికారులు నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రిటైర్డ్ పోలీస్ అధికారుల అసోసియేషన్‌లో చేరి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 40 మందిని పోలీస్ కమిషనర్ సత్కరించారు. కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, రిటైర్డ్ అధికారుల అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు రాజమౌళి, మల్లయ్య , లింగయ్య పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరిస్తాం

కలెక్టరేట్, డిసెంబర్ 17 : దీర్ఘకాలంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తెస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఆర్‌డీవో కె.మహేశ్వర్ తెలిపారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని రెవెన్యూ గార్డెన్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కోశాగార కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన పలువురు ఉద్యోగులను ప్రతి విభాగానికి ఇద్దరు చొప్పున 50 మందిని సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు పెండ్యాల కేశవరెడ్డి, కార్యదర్శి ఎలదాసరి లింగయ్య, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి, లక్ష్మీరాజం, నర్సింహాచారి, కృష్ణమూర్తి, మక్సూద్ అహ్మద్, మోహన్‌రెడ్డి, విశ్వనాథం, ఆర్.సత్తయ్య, కోశాధికారి శ్రీరాజారాం, సంయుక్త కార్యదర్శులు ఎల్లయ్య, పద్మారావు, ఎన్.రాజయ్యతో పాటు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ డే వేడుకలు

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 17: హుజూరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి హాజరైన ఆర్డీవో రమేశ్ బాబు.. పలువురు రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి శివరామకృష్ణ, టీఎస్‌జీఆర్ఈఏ హుజూరాబాద్ మండలాధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ పాషా, విష్ణుదాసు గోపాలరావు, పిల్లల లక్ష్మీనారాయణ, జవర్లన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో టాప్రా (తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో పలువురు రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట, డిసెంబర్ 16: టీఎస్‌జీఆర్ఈఏ జమ్మికుంట యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలో 75 సంవత్సరాలు నిండిన 10 మంది పింఛన్‌దారులను సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌టీవో సుమన్, సీనియర్ అకౌంటెంట్ ప్రభాకర్ హాజరుకాగా, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్‌రావు, బుర్ర విఠల్‌రావు, కోశాధికారి శ్యాంసుందర్, సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

రాంనగర్, డిసెంబర్ 17: జిల్లా జైలులో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేశ్.. ఖైదీలకు పోక్సో యాక్ట్, మోటార్ వెహికల్ యాక్ట్, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళా జైలును కూడా సందర్శించి మహిళా ఖైదీలతో మాట్లాడారు. జైలులో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శ్రీనివాసు, జైలర్స్ శ్రీనివాస్, రమేశ్, డిప్యూటీ జైలర్స్ శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమేశ్, సుధాకర్ రెడ్డి, సంగీత, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లాయర్ మహేశ్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల అరెస్ట్

తిమ్మాపూర్ రూరల్, డిసెంబర్ 17: చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులను పోలీసులు అడ్డుకొని అరెస్టులు చేశారు. ఎల్ఎండీ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు నారదాసు ఆగంరావు, అధ్యక్షుడు బుడిగే అంజయ్య, ఉపాధ్యక్షుడు పప్పు శ్రీనివాస్, కోశాధికారి పాఠకుల అంజయ్య, కార్మికులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన ఆశ కార్యకర్తల బస్సు జాత

కళా ప్రదర్శనలో ఆశ కార్యకర్తలు

విద్యానగర్, డిసెంబర్ 17: తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ చేపట్టిన బస్సు జాత మంగళవారం జిల్లా కేంద్రానికి చేరుకోగా, జిల్లాలోని ఆశ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గీతా భవన్ చౌరస్తా నుంచి ఆశ వర్కర్స్ డప్పు నృత్యాలు, బతుకమ్మ, బోనాలు, కోలాటం, ఆశ కార్యకర్తల డిమాండ్ల ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ ర్యాలీగా కలెక్టరేట్ వరకు చేరుకున్నారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరేళ్ల శ్రీలత అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ జాత బృందం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి. జయలక్ష్మి, ఆర్.నీలాదేవి, కోశాధికారి గంగమణి, ఉపాధ్యక్షురాలు ఆర్ సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత, పద్మ, రాష్ట్ర నాయకురాలు బాలమణి హాజరయ్యారు. ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పీ జయలక్ష్మి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో 18 వేల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గిట్ల ముకుంద రెడ్డి, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రంగవేణి శారద, ఉపాధ్యక్షులు రాజమణి, శంకరమ్మ, ప్రియాంక, లక్ష్మి, సరిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇద్దరిపై మాల్ ప్రాక్టీస్ కేసు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 17 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ మూడో, ఐదో సెమిస్టర్ పరీక్షల్లో ఇద్దరిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపల్లిలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కళాశాలలో ఐదో సెమిస్టర్ పరీక్షకు హాజరైన ఒకరు, గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో సెమిస్టర్ పరీక్షకు హాజరైన ఒకరు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పట్టుబడినట్లు వివరించారు.

రూ.1200 కోట్లతో నగర రూపు రేఖలు మార్చాం: మేయర్

కార్పొరేషన్, డిసెంబర్ 17: నగరంలో తమ పాలకవర్గం హయాంలో రూ.1200 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి నగర రూపురేఖలను పూర్తిగా మార్చివేశామని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. మంగళవారం 4వ డివిజన్‌లోని ఖాన్‌పురలో రూ.5 లక్షల నిధులతో డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, 4వ డివిజన్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి చాలా అభివృద్ధి పనులు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించామన్నారు. ఇంకా మిగిలిన 5 శాతం పెండింగ్ పనులను కూడా రెండు మాసాల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నుజహాత్ ఫర్హీన్ అలీ, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, డీఈ అయూబ్ ఖాన్, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్ పరామర్శ

కరీంనగర్‌లోని 58వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయమ్మ భర్త వెంకటేశం అకాల మృతిపై మేయర్ యాదగిరి సునీల్ రావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కార్పొరేటర్ విజయమ్మ కుమారుడు ప్రసాద్‌ను మేయర్ పరామర్శించారు. వెంకటేశం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలి: సీపీ

రాంనగర్, డిసెంబర్ 17: పోలీసు సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలని సీపీ అభిషేక్ మొహంతి పోలీస్ అధికారులకు సూచించారు. కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం కమిషనరేటులోని అన్ని విభాగాల అధికారులు, పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌వోలతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులందరికీ పలు కీలక సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణతో పాటు ఏసీపీలు శ్రీనివాస్, నరేందర్, వెంకటరమణ, శ్రీనివాస్ జీ, విజయ్ కుమార్, వేణుగోపాల్, కాశయ్య, మాధవి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జస్టిస్ శమీం అక్తర్ పర్యటన

కలెక్టరేట్, డిసెంబర్ 17 : ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ శమీం అక్తర్ బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్‌లో షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణపై బహిరంగ విచారణ చేయనున్నారు. ఆయా కులాల ప్రతినిధులు అందజేసే వినతులు స్వీకరించనున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకుడు ఎం.నాగైలేశ్వర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

డీఈవోపై ఆర్జేడీ విచారణ

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 17 : కరీంనగర్ జిల్లా విద్యాధికారిపై డీటీఎఫ్, టీపీటీఎఫ్ సంఘాలు ఇటీవల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాఠశాల విద్యాశాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే సత్యనారాయణ రెడ్డి విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా, జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రావు ఉపాధ్యాయులను అక్రమంగా సస్పెండ్ చేశారంటూ తగిన సాక్ష్యాలతో ఉపాధ్యాయ సంఘాలు ఆర్జేడీకి వివరించారు. డీఈవో పుట్టిన తేదీపై, బీఈడీ అర్హతలపై గతంలో వచ్చిన అభియోగాలతోపాటు, అనవసరపు ఫార్మాట్లు రూపొందించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై పని భారాన్ని పెంచుతున్నారని, తదితర అంశాలను ఆర్జేడీ దృష్టికి తీసుకువెళ్లారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేయాలని ఉపాధ్యాయ సంఘాలు ఆర్జేడీని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. విచారణలో డీటీఎఫ్, టీపీటీఎఫ్ సంఘాల నాయకులు వీ రాజిరెడ్డి, ఆవాల నరహరి, తూముల తిరుపతి, పీ దామోదర్ రెడ్డి, జే రామచంద్రా రెడ్డి, వీ బాలయ్య తదితరులు ఉన్నారు. అలాగే, జిల్లా కేంద్రంలోని సప్తగిరికాలనీ